# అంచలంచలుగా ప్రకటన గ్రంధ వివరణ - కార్యక్రమం 4

**అనౌన్సర్:** నేడు ప్రతీ నలుగురు క్రైస్తవులలో ఒకరు క్రీస్తు తమ జీవిత కాలంలో వస్తాడని నమ్ముతున్నారు. భవిష్యత్తును గురించి ఆసక్తితో ఉన్న మనందరికీ ప్రకటన దేవుని సదేశం. క్రీస్తు చివరగా బోధించిన సంఘారోహణ, రెండవ రాకడ, అంత్య తీర్పు వంటి ముక్యమైన అంశాలతో పాటు, సాతానుకు, అంత్య క్రీస్తుకు అబద్ధపు బోడలను అనుసరించే వారికి చివరికి ఏమి జరుగుతుందో ఈ ప్రకటన గ్రంధం చెబుతుంది. మహా శ్రమల కాలంలో, అర్మగిద్దోను యుద్ధంలో, రెండవ రాకడలో యేసు భూమికి తిరిగి వచ్చినప్పుడు, భవిష్యత్తులో ఏమి జరుగు తున్నదో యేసు ఈ గ్రంధంలో తెలియజేస్తున్నాడు. ఈ గ్రంధంలో ఆయన సహస్రాబ్ది గురించి, మానవులందరూ ఎదుర్కోను అంత్య తీర్పును గురించి, ప్రజల కొరకు చేసిన నిత్య ప్రణాలికల గురించి తెలుపుతున్నాడు.

ఈ రోజు దేవుడు మన భవిష్యత్తు కొరకు ఏర్పాటు చేసిన విషయాల్ని మీరు అర్ధం చేసుకొనేలా ప్రకటన గ్రంధంలో ఆయన చెప్పిన సంగతులను విడమరిచి వాటిలోని మర్మములను మీకు వివరించబోతున్నాము. జాస్ ఆంకెర్బర్గ్ షో లోని ఈ ప్రత్యేక కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నాము.

*****

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : మా ప్రోగ్రాముకు ఆహ్వానిస్తున్నాం. అద్భుతమైన ప్రకటన గ్రంధాన్ని దేవుడు మనకిచ్చాడు. దీనిని, ప్రపంచ సంఘటనలలో మనమెక్కడున్నాము, భవిష్యత్తులో ఏంజరగబోతున్నదని తెలుసుకొనేందుకు ఇచ్చాడు. దేవుడు చెప్పినది జరుగుతుంది. ఐతే పలువురికి ప్రకటన గ్రంధం సరిగా అర్ధం

కావడంలేదు. ఈ రోజు దీనిని మనకర్ధమయ్యేలా చెప్పే ఒక అతిధి వచ్చాడు. ఇతడు డా. జిమ్మీ డెయంగ్, ఇతడు జర్నలిస్టు, హోలీ లాండు, ఇశ్రాయేలులో 1993 నుండి ఉన్నాడు. అప్పటినుంచి ఇశ్రాయేలు ప్రధాన మంత్రులనందరినీ ఇంటర్వ్యూ చేశాడు. మధ్య ఆషియా గురించి బాగా క్షుణ్ణంగా తెలిసిన వ్యక్తి. ఇతడొక గొప్ప ప్రవచన పండితుడనే అంశాన్ని మీరు తెలుసుకుంటారు. ఐతే, ఇక్కడ నాకు నచ్చినదేమిటంటే, ప్రకటన గ్రంధంలోని మర్మాలను ఇతడు మామూలు మనుష్యులకు కూడా అర్ధమయ్యేలా చెప్పగలరు. మన ప్రోగ్రాం గురించి చెప్పాను. మునుపటి కార్యక్రమాలు చూడకుండా ఈ కార్యక్రమాన్ని మాత్రమే చూస్తునట్లైతే, ఈ స్తంభాల గురించి చెప్పి ప్రకటన గ్రంధంలోని మిగిలిన విషయాలను చెప్పండి.

డా. జిమ్మీ డేయోంగ్: జాస్, ప్రకటన గ్రంధంలోని మూడు ప్రధాన సంఘటనలు కాలక్రమానుసారంగా ఎలా జరుగుతున్నాయో వివరించడానికి మరియు ప్రకటన గంధంలోని విషయాలు ప్రత్యేకముగా భవిష్యత్తును గురించి వ్రాయబడిన విషయాలు మనకు ఎలా ఉపయోగపడనై యున్నావో తెలుసుకోడానికి ఇది సులువైన విధానము. మొదటి స్తంభము తరువాతి ముఖ్యమైన విషయమైన సంఘారోహణకు సూచన. ప్రధాన దూత శబ్దముతో, దేవుని బూరతో ప్రభువు దిగివచ్చినప్పుడు మనము యేసుక్రీస్తుతో పరలోకమునకు కొనిపోబడుదుము. నీవు నేను ఇక్కడే ఉన్నాము గనుక అదింకా జరగలేదు. సంఘారోహణము జరగనైయున్న విషయము. మనకు సంఘారోహణమునకు కొద్దిగా ముందున్నాము.

ఐదవ అధ్యాయములో, దూతల సమూహము "గొర్రెపిల్లకు మహిమ" అని పాడుతున్నారు. ఆ తరువాత కొంత సమయము, ఈ సమయము యేడు సంవత్సరములు, ఇదే మహాశ్రమల సమయముగా చెప్పబడినది. ఆరవ అధ్యాయములో మూడు రకముల తీర్పుల ప్రారంభమును చెబుతున్నవి: ఆ మూడు తీర్పులు యేడు ముద్రలు, యేడు బూరలు, మరియు యేడు పాత్రల తీర్పులు. ఈ 21 తీర్పులు ఆ యేడు సంవత్సరములు

జరుగుతున్న కొలది తీవ్రరూపము దాల్చును. మహాశ్రమల కాలంలోని మొదటి మూడున్నర సంవత్సరములు అభద్ధసంఘు నేపద్యము కొనసాగుతుంది, అది ప్రకటన 17 లో ఉన్నది. ఈ మొదటి మూడున్నర సంవత్సరాల కాలములోనే ఇద్దరు సాక్షులు ప్రకటించుటయూ జరుగును. అ ఇద్దరు సాక్షులు చంపబడి మూడున్నర రోజులు యెరూషలేము వీదులలో పడవేయబడుదురు, వారు జీవిము పొంది పరలోకమునకు ఆహ్వానించబడుదురు.

మహాశ్రమల మధ్యలో ఆకాశములో ప్రధాన దూత నాయకుడుగా ఉన్న దేవుని దూతల సమూహమునకును, సాతాను నాయకుడుగా ఉన్న అతని దూతల సమూహమునకును యుద్ధము జరుగును. అప్పుడు సాతానును అతని దూతలును భూమికి నెట్టివేయబడుదురు. అప్పుడు పరలోకములోని వారు "దేవునికి స్తుతి, సాతానుడు పడద్రోయబడెను" అంటారు, అదే సమయములో భూమిపై నున్నవారు"అయ్యో, సతానుడు భూమిపై పడవేయబడెను" అంటారు. అప్పుడు వాడు భూమిపై యోధులు లేకుండా చేయుటకు వారికి శ్రమలు కలుగజేయ ప్రయత్నించును.

మహాశ్రమల కాలములోని చివరి మూడున్నర సంవత్సరములలో యేడు బూరల మరియు యేడు పాత్రల తీర్పులు ఉండును. ఈ చివరి మూడున్నర సంవత్సరాల నేపద్యమును గమనిస్తే అది నేడు మనము ఇరాకుగా పిలుస్తున్న యూఫ్రటీసు నదిని ఆనుకొని యున్న పట్టణమైన బబులోను అనగా పాతకాలపు బబులోనులో ప్రధాన స్తావరమును కలిగియుండు ప్రపంచ మంతిటికీ యుండే ఒకే ఆర్ధిక, రాజకీయ మరియు ప్రభుత్వ విధానముగా యుండును. ఆకాలము చివరిలో క్రీస్తుని ప్రభువుగా, రక్షకునిగా అంగీకరించి సంఘారోహణములో పరలోకమునకు వెళ్ళిన మన మందరము తెల్లని గుఱ్ఱములపై వస్తాము. మనము యేసు మన ముందు తెల్లని గుఱ్ఱముపై వస్తుండగా ఆయన వెనుక మనమందరమూ భూమిపైకి, యెరూషలేము నగరమునకు

ఒక్కొక్కరము ఒకొక్క గుబ్బముపై వస్తామని నమ్ముతున్నాను. అదే క్రీస్తు ప్రత్యక్షత లేక యేసుక్రీస్తు తిరిగి వచ్చుట.

అర్మగిద్దోను యుద్ధము జరుగుతుంది. తరువాత సతానుడు వెయ్యేండ్లు మట్టులేని గోతిలో వేయబడును మరియు క్రీస్తు తన వెయ్యేండ్ల పరిపాలనను ప్రారంభించును. ఆ వెయ్యేండ్ల పరిపాలన తరువాత సాతాను కొంత కాలమునకు విడిచిపెట్టబడి తరువాత మళ్ళీ దేవునిచే బంధించబడును అప్పుడు యేసు న్యాదిపతిగా కూర్చొను  ధవళ సిమాహాసన తీర్పు జరుగును. ఆయన తనను అంగీకరించని వారి పేరులు జీవగ్రంధములో ఉండకపోవుట వలన వారిని అగ్నిగుండములో పడవేయును. అప్పుడు మనము నూతన పరలోకము, నూతన భూమి మరియు నూతన యేరూషలేముగల నిత్యజీవములోనికి ప్రవేశిస్తాము.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:**    :  అద్భుతం, జిమ్మీ, కొందరు క్రీస్తు రెండవ రాకాడను, సంఘమును కొనిపోవుటకు వచ్చు సమయాన్ని కలిపి ఒకటే అంశముగా అనుకుంటారు, వారికి క్రీస్తు రెండవ రాకడ గురించి తెలుసు ఐతే క్రీస్తు సంఘమును కొనిపోవుటకు మధ్యాకాశములోనికి రావడానికి ఆయన భౌతికముగా భూమిపైకి రెండవసారి రావడానికి గల వ్యత్యాసము తెలియజేయండి.

**డా. జిమ్మీ డేయోంగ్:**  ఇది చాలా ముఖ్యమైన అంశము, యేసు తాను అప్పగింపబడనైయున్న ముందు రాత్రి పస్కావిందును ఆచరిస్తున్నప్పుడు చెప్పిన విషయం మీకు గుర్తుందా. "మీ హృదయములను కలవరపడనియ్యకుడి; దేవునియందు విశ్వాసముంచుచున్నారు నాయందును విశ్వసముంచుడి. నా తండ్రి యింట అనేక నివాసములు కలవు, లేనియడల మీతో చెప్పుదును, మీకు స్థలము సిద్ధపరచ వెళ్ళుచున్నాను. (ఇప్పుడు వినండి) .. నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరలా వచ్చి .. మిమ్మును తీసుకొని

పోవుదును". ఇక్కడ ఆయన సంఘారోహణము గురించి చెబుతున్నాడు. సంఘారోహణములో ఆయన భూమిపైకిరాడు; మనలనే పరలోకములోనికి కొనిపోవును. అదే సంఘారోహణము. అప్పుడు క్రైస్తవులు భూమిని విడిచి మరొక స్థలమునకు కొనిపోబడుదురు. క్రీస్తు రెండవ రాకడ అనగా అర్మగిద్దోను యుద్ధము తరువాత యేసుక్రీస్తుతో రాజ్యమును స్థాపించుటకు ఆయనతో తెల్లని గుఱ్ఱములపై భూమిపైకి వచ్చుట. అనగా సంఘారోహణమప్పుడు మనము ఆయనను మధ్యాకాశములో కలుసుకుంటాము, రెండవ రాకడలో మనము ఆయనతో పరలోకము నుండి భూమికి దిగివస్తాము.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : మంచిది, ఈ 21 తీర్పులు తీవ్రతరమౌతాయని చెప్పారు. ఇది మత్తయి సువార్త 24 లో యేసు చెప్పినట్లుగా అవి స్త్రీ ప్రసవ వేదనగా ఉంటాయన్నాడు, స్త్రీ ప్రసవ సమయములో భరించలేని నొప్పులు కలుగును అవి అంతకంతకు పెరుగును కానీ తగ్గవు. ఆ మహాశ్రమల కాలంలో అలానే జరుగుతుందని మీరంటున్నారా. మహాశ్రమల కాలాన్ని ప్రారంభించే యేడు ముద్రల తీర్పులను గురించి చెప్పండి.

డా. జిమ్మీ డేయోంగ్: యేడు ముద్రల తీర్పులలో అంత్యక్రీస్తు ప్రత్యక్షత గురించికూడా యున్నది, అతడు తెల్లని గుఱ్ఱముపై వచ్చునని ప్రకటన 6 అధ్యాయం మొదటి రెండు వచనములో యున్నది. 3,4 వచనాలలోని ఎఱ్ఱని గుఱ్ఱముపైని వ్యక్తి ప్రపంచమంతటా ప్రత్యేకముగా మధ్య ఆషియా దేశాల సమాఖ్యపై జరుగు యుద్ధములకు సూచనగా యున్నాడు. నల్లని గుఱ్ఱముపై చేతిలో త్రాసుతో నున్న వ్యక్తి కరువులు, తెగుల్లకు సూచనగా యున్నాడు: "దేనారమునకు సేరు గోదుమలు,దేనారమునకు మూడు సేర్ల యవలు". మూడవ ముద్ర తీర్పులో భయంకర కరువు కలుగును. పాండు వర్ణ గుఱ్ఱముపై వ్యక్తి మరణము, ఈ తీర్పుతో ఆ సమయములో భూమిపై ఉన్న జనాభాలో నాల్గవ భాగము చనిపోవును. అనగా ప్రతీ నలుగిరిలో ఒకరు- 1.5

బిలియనుల ప్రజలు. ఐదవ తీర్పు, ఆ మహాశ్రమల కాలములో క్రీస్తును విశ్వసించిన వారు హతసాక్షులగుట. వీరు క్రైస్తవులు కాదు, వారు వెళ్ళిపోయారు, కానీ క్రీస్తును విశ్వసించిన యూదులు, అన్యులు. పరలోకములో ప్రభువు చంద్రుని రక్తముగాను సూర్యుని నల్లగా మార్చుట వలన పర్యావరణ తీర్పు ఈ లోకముపై ప్రారంభమగును. మనము నేడు వింటున్న భూకంపములు అన్నీ ఇంకా ప్రపంచమంతటా అధికమగును. అదే ఆరవ ముద్ర తీర్పు.

యేడవ ముద్ర గురించి ఎనిమిదవ అధ్యాయం మొదటి వచనములో ఉన్నది: పరలోకములో అరగంట నిశబ్దము. భూమిపై నున్న ప్రజలపై ఈ తీర్పులు వచ్చినప్పుడు పరలోకంలో ఉన్న మనం దీన్ని చూసినప్పుడు ఎంత ఆశ్చర్యపోతామో ఈ వాక్యము మనకు తెలియజేస్తుంది. ఈ యేడవ ముద్ర తీర్పులోనుంచే ఏడు బూరల తీర్పులు ప్రారంభమౌతాయి. మరియు పర్యావరణ తీర్పులు దీనితో ప్రారంభమవడాన్ని చూస్తాము ఎందుకనగా ఈ బూరల తీర్పుల ప్రారంభములో సముద్రములలో మూడవ భాగము రక్తముగా మారుతుంది. సముద్రములోని చేపలలో మూడవ భాగము నశిస్తుంది మరియు సముద్రములోని ఓడలలో మూడవ భాగము నాశనమైపోతాయి. వాటి వెంట చెట్లలో మూడవ భాగము కాలిపోవడము మరియు గడ్డి అంతయూ కాలిపోవడము జరుగుతుంది. ఈ పర్యావరణ తీర్పు బూరల తీర్పుతో ప్రారంభమై చివరి మూడున్నర సంవత్సరాలలో వచ్చే పాత్రల తీర్పుల ద్వారా మరింత తీవ్రమై యేసుక్రీస్తు యొక్క రెండవ రాకడ వరకు కొనసాగును.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : సరే చిన్న విరామం తీసుకోబోతున్నాము, తిరిగి వచ్చిన తరువాత ప్రకటన 11:3-13 ఉన్న ఇద్దరు శాక్షులకు ఏమి జరుగుతుందనే విషయాలను మరికొంచం వివరించమని జిమ్మీని అడగనై యున్నాను. సామాన్య విశ్వాసులలో ఈ ఇద్దరు శాక్షులు ఎవరు వారు తెలియచేసే విషయాలు ఏమిటి

అని ఎంతో చర్చజరుగుతుంటుంది. జిమ్మీ గారు దానిని వివరిస్తూ వెళ్ళిపోయారు, దానిని మళ్ళీ మనం వినసైయున్నాము, తరువాత మట్టులేని గొయ్యిలోనుండి భూమిపైకి రానైయున్న గ్రహాంతర వాసుల దాడిని దేవుడు వోప్పుకోవడాన్ని గురించి చర్చించనున్నాము. దానిని మీరు తప్పక చూడాలి, చూస్తూనే ఉండండి, వెంటనే వచ్చేస్తాం.

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మంచిది, మేము మళ్ళీ వచ్చాం. డా. జిమ్మీ డెయంగ్ తోటి చర్చిస్తున్నాం. భవిష్యత్తులో జరగబోయే సంగతులను దేవుడు మనకు ప్రకటన గ్రంధములో విశదంగా తెలియజేసాడు. శ్రమల కలంలోని మొదటి మూడున్నర సంవత్సరాలలో సువార్త ప్రకటించే ఇద్దరు సాక్షుల్ని గురించి జిమ్మీ క్లుప్తంగా వివరించారు వారెవరనే విషయాన్ని మట్లాడుకుందాం. వారి పనేమిటి, వారేమి చెబుతారు, వారికి ఏమి జరుగుతుంది అనే విషయాలను బైబిలు తెలియజేస్తున్నది.

**డా. జిమ్మీ డేయోంగ్:** జాన్, దాన్ని చెప్పేందుకు ముందు ప్రకటన గ్రంధంగుండా ప్రయనిచడం కీలక మని గుర్తించుకోవాలి, ఎందుకనగా అదే మనకు మిగిలిన విషయాలను వివరిస్తుంది. ఇది ఒక అస్థిపంజరము దానికి అతికించ వలసిన మాంసాన్ని ప్రకటన గ్రంధంలోని మిగిలిన వాక్యభాగములనుండి తీసి అతికించవచ్చు. మనము తీర్పుల ముగింపు మరియు మహాశ్రమల కాలం చివరి మూడున్నర సంవత్సరాలలో జరిగే విషయాలను మాట్లాడుకుంటున్నాము. ఇప్పుడు మళ్ళీ ఆ ఇద్దరు శాక్షులను గురించి చర్చిస్తే, గమనిచండి నేను మన భవిష్యత్ సిద్ధాంతములో సంఘారోహణము తరువాతి విషయాలను చూస్తున్నాము. అది ఇద్దరు శాక్షులు కనబడే సమయము. 11వ ఆదాయం మూడవ వచనం నుండి ఈ రానైయున్న ఇద్దరు శాక్షులను

గురించి వ్రాయబడి యున్నది.  వాళ్ళు యేరూషలేము లోని దేవాలయపు పర్వతముపై స్థావరము ఏర్పరచుకుంటారు. వాళ్ళు మూడున్నర సంవత్సరాలు ప్రకటిస్తారు. అక్కడ 1260 రోజులు అని యున్నది. ఇది ఆశక్తికరం, ఎందుకనగా అవి క్రైస్తవ కేలెండరు ప్రకారం మూడున్నర సంవత్సరాలు కాదు కానీ యూదుల కేలెండరు ప్రకారం మూడున్నర సంవత్సరాలు. యూదుల లూనారు కేలెండరు ప్రకారం 12 నెలలకు 30 రోజుల చొప్పున 360 రోజులు. అదే మనము 1260 రోజులను చూచునప్పుడు అర్థమిదే. ఇది సంఘము మహాశ్రమాలలో ఉండదు అందానికి ఇది మరొక నిదర్శనము. ఇది యూదులు మరియు అన్యులకు మాత్రమె.

ఈ ఇద్దరు శాక్షులు 1260 రోజులు లేక మూడున్నర సంవత్సరాల పరిచర్య సమయములో కాపాడబడతారు. ఉదాహరణకు, ఎవరైనా వీరికి హానిచేయ తలిస్తే వీరి నోటనుండి అగ్ని వచ్చి వారిని దహించివేస్తుంది, వీరు కాపాడబడతారు. ఆకాశమునుండి వర్షము పడకుండా ఆపుటకు, భూమిపై తెగుల్లను రానిచ్చుటకు వీరికి అధికారమున్నది. వారి పరిచర్య సమయములో ఈ ఇద్దరు సాక్షులు కాపాడబడుదురు. మొదటి ఫలితముగా 144,000 స్త్రీసాంగత్యము ఎరుగని యూదులు యేసుక్రీస్తును మెస్సియగా, రక్షకునిగా అంగీకరిస్తారు. ఇది ఏడవ అధ్యాయం నాల్గవ వచనం నుండి వ్రాయబడి యున్నది. ఈ ఇద్దరు సాక్షులు మరియు 144,000 స్త్రీ సాంగత్యము ఎరుగని యూదులు ప్రపంచమంతటా సంచారము చేసి దేవుని రాజ్య సువార్తను అందిస్తారు గనుక ఆ ఏడు సంవత్సరాల కలంలో దేవుని రాజ్య సువార్త వినే అవకాశం అందరికీ లభిస్తుంది.

ఆ ఇద్దరు సాక్షులు ఎవరనే విషయములో నేక ఊహగానాలున్నాయి.నా ఉద్దేశము ప్రకారము అ ఇద్దరు సాక్షులు ఒకరు, యొర్దాను నది దాటిన తరువాత అగ్ని రధములతో పరలోకమునకు కొనిపోబడిన ఏలియా మరియు రండవ వారు ఆదికాండము 5 లో ఉన్న హనోకు, ఒకరోజున ఆయన దేవునితో నడుస్తూ వెళ్ళాడు. వాస్స్ హాప్నెర్ చెప్పిన చిన్న కదా నాకెంతో ఇష్టము. ఆయన దేవునితో నడుస్తున్నప్పుడు దేవుడతనితో,

"హనోకు, మనము మా ఇంటికి చలా దగ్గరగా మీ ఇంటికి చాలా దూరముగా వచ్చేసాము కనుక తిరిగి నీ ఇంటికెందుకు నాయింటికే వచ్చెయ్" అన్నాడు. అందుకే ఆయన లేకపోయెను అని యున్నది. కనుక వీరే అయుంటారు.

ఏలియా మరియు హనోకు ఇద్దరూ  చూడలేదు. అయితే హెబ్రీ 9:27 లో "మనుష్యులొక్కసారే మృతి పొందవలెనని నియమింపబడెను, అ తరువత తీర్పు జరుగును" అని వ్రాయబడింది. వాళ్ళే తిరిగి భూమిపైకి వచ్చారని, వాళ్ళే ఆ ఇద్దరు సాక్షులని, ఏలియా, హనోకులని నా నమ్మకము, వాళ్ళు చంపబడి మూడున్నర రోజులు తరువాత, వాళ్ళు యెరూషలేము వీధులలో మూడున్నర రోజులు పడవేయబడతారు వాళ్ళు యెరూషలేము వీధులలో పడవేయబడటాన్ని లోకమంతా చూస్తుంది. వాళ్ళేమి చేస్తారో మీకు తెలుసా,జాస్? వాళ్ళు పండగ చేసుకుంటారు ఒకరికి ఒకరు బహుమతులు పంపుకుంటారు. ఈ ఇద్దరు సాక్షులు ఇక తమను భాదించరనే ఆనందముతో వాళ్ళు బహుమతులు పంపుకుంటారని వాక్యములో ఉన్నది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : దానిగురించి మాట్లాడుకుందాం. వాళ్ళు చనిపోయినందుకు అందరూ ఆనదించడానికిగల కారణము వారికి గొప్ప బలముండటము. వాళ్ళు పరిచర్యలో ఉన్నప్పుడు దేవుడు వారికి గొప్ప శక్తినిచ్చాడు. ఎవరైనా వారిని ముట్టుకోవడానికి ప్రయత్నిస్తే, వారికి ఏమౌతుంది?

**డా. జిమ్మీ డేయోంగ్:** వాళ్ళు పరలోకము నుండి అగ్నినిదించి ఇతరులను నశింపచేయగలరు. కీలక మైన విషయ మేమంటే దేవుడే వారిని సంరక్షిస్తాడు గనుక మొదటి మూడున్నర సంవత్సరాలలో అంతకు మునుపెన్నడూ సువార్త వినని వారికి వీరి వలన సువార్త వినుటకు అవకాశముదొరుకుతుంది. మరొక విషయము వాళ్ళు పునరుత్థానము చేయబడి పరలోకములోనికి వెళ్తారు.  మీరు ఆలోచించు లాగున దీనిని మీ

మనస్సనే కంప్యూటర్లో పెట్టి చూడండి. లూకా 24వ అధ్యాయములో యేసుక్రీస్తు సమాధియొద్ద ఇద్దరు వ్యక్తులు తెల్లని వస్త్రములతో ఉన్నట్లు వ్రాయబడినది. మేరి వచ్చినప్పుడు వాళ్ళు, "ఆయన ఇక్కడ లేదు ఆయన లేచియున్నాడు" అన్నారు. అపోస్థలుల కార్యములు ఒకటిలో, ఒలీవల కొండపై నుండి ఆయన పరలోకమునకు ఆరోహణమైనప్పుడు, వాక్యములో చూస్తే, తెల్లని వస్త్రములు ధరించిన ఇద్దరు మనుష్యులు "మీరందుకు నిలిచి ఆకాశముపైపు చూచుచున్నారు? ఆయన ఏ రీతిగా వెల్లెనో ఆ రీతిగానే తిరిగి వచ్చును" అన్నారు. న ఉద్దేశం ప్రకారం ఇద్దరు సాక్షులు- ఏలియా, హనోకులు- యేసుక్రీస్తు పునరుత్థానమును, పరలోకమునకు ఆరోహణమును చూచారు. ఆయన తిరిగిరానై యున్నారని వారికి తెలుసు. దానినే వాళ్ళు ఈ మూడున్నర సంవత్సరాలలో ప్రచురించనై యున్నారు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : మంచిది ముద్రల తీర్పులను పర్యవరణ అంశాల్ని గమనించాం. బూరల తీర్పులు ఆసక్తికరంగా ఉన్నాయి, ప్రత్యేకంగా ఐదవది. చెట్లను గడ్డిని దేవుడు కాల్చివేయడాన్ని ప్రకటన 8:7 లో, చేపలు చనిపోవడాన్ని 8:9 లో, నీళ్ళు చేదుగా మార్చబడటాన్ని 8:10 లో, ఆకాశం చీకటవ్వడాన్ని 8:12 లో చదువుతాం. తర్వాత ఐదవ బూర, దాన్ని గురించి, దాని వెనువెంటనే ఏమి జరుగుతుందో మాకు చెప్పండి?

**డా. జిమ్మీ డేయోంగ్:** ఏమిజరుగుతుందనగా అంతులేని గొయ్య తెరువ బడుతుంది. దేవుడు సతానుకు ఆ అంతులేని గొయ్యయొక్క తాళపు చెవినిస్తాడు. అతడు దానిని తెరుస్తాడు, ఆ అంతులేని గోయ్యాలోనుండి- ఇప్పుడు ఈ అంతులేని గొయ్య ఎక్కడున్నది, మనకు తెలియదు, నా ఉద్దేశం అది ఎక్కడో రోదసిలో ఒక చోట ఉండి యుంటుంది, శాస్త్రజ్ఞులు మాట్లాడుతున్న రోదసిలోని నల్లని గుంటలు ఇవేనేమో- అదెక్కడున్ననూ, ఆ అంతులేని గొయ్యలోనుండి దెయ్యాలు, గ్రహాంతర వాసులు, గుర్తుపట్టనటువంటి ఎగిరేవస్తువులు వస్తాయి.

నేనెందుకు ఈ మాట చెప్పాను? ఇవి గుర్తుతెలియని జీవులలాగున్నాయి వీటిని  మిడతలు అని చెబుతున్నది. గొల్లభామల వంటి మిడతలు కావు- హాప్, హాప్, హాప్ - కానీ అవి వేరే రకం మిడతలని అనుకుంటాను, నా ఉద్దేశములో అవి భూమిపైకి దాడికి వచ్చే గ్రహాంతర వాసులైయుంటారు. వాటికి మనుష్యుని వంటి ముఖము, స్త్రీలవంటి జుట్టు, సింహపు కోరలు, యుద్ధానికి వెళుతున్నప్పుడు గుఱ్ఱాలకుండే చాతికవచము మరియు తెల్ల వంటి తోక ఉన్న వింత జీవులుగా మరియు భూమిపైకి రాని యున్న దురాత్మలుగా వివరించబడ్డాయి. అవి భూమిపై మనుష్యులను భాదించును. మీరు ఆరవ బూర తీర్పును చూస్తే అవి చంపునని యున్నది. ఈ మట్టులేని గోతిలోనుండి వచ్చిన ఈ దురాత్మలు భూమి జనాభాలో మూడవ వంతును సంహరించును. అనగా ఆ సమయములో భూమి జనాభాలో దాదాపుగా సగము మంది అంటే మూడు బిలియనుల జనులు నశించును.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:**    :  సరే, జిమ్మీ, మీరు ముద్రల తీర్పుల గురించి చెప్పారు, బూరల తీర్పుల గురించి చెబుతూ పాత్రల తీర్పులు జరిగేంత వరకూ అవి తీవ్రమౌతాయని చెప్పారుకదా. ఆసమయములో భూమి పరిస్థితి ఏమౌతుంది?

**డా. జిమ్మీ డేయోంగ్:**  అవి త్వరగా జరిగిపోతాయి, జాస్, ఎందుకంటే బబులోను నగర నాశనముతో యేడు సంవత్సరాల మహాశ్రమల అంతానికి దారితీస్తాయి. వాటికి ముందు పర్యావరణ తీర్పులు చివరి దశకు చేరుకుంటాయి. గుర్తున్నదా బూరల తీర్పులలో సముద్రములో మూడవ భాగము రక్తముగాను, సముద్ర చేపలలో మూడవ భాగము చచ్చినట్లుగా ఉన్నది. ఈ పాత్రల తీర్పులలో సముద్రములన్ని రక్తముగా మారుట, చేపలన్నీ చచ్చుట జరుగును. సూర్యుడు యెంతగా వేడెక్కుతాడంటే, భూమిపైన మనుష్యుల శరీరాలు కాలిపోయి ఆ భాధకు తట్టుకోలేక జనులు తమ నాలుకలనే కారుచుకుంటారు. కానీ మీరొక విషయాన్ని

గమనించాలి. పదహారవ అధ్యాయంలో చూస్తే భూమిపైన జనులు ఇంత భయంకర తీర్పులను అనుభవిస్తున్నా యేసుక్రీస్తు వైపుకు మాత్రం తిరుగరు. ఈ కటిన తీర్పులను బట్టి వారు దేవుని నామమును దూషిస్తారు.

ఆరవ పాత్ర తీర్పులో, 16వ అధ్యాయం 12వ వచనంలో మహాశ్రమల కాల ముగింపునకు అన్ని దేశములు ఒక్కటిగా కూడుకొనిన యెరూషలేముకు తూర్పు దేశపు రాజులు వచ్చునట్లుగా మార్గము సిద్దముచేయబడుతుంది. మధ్యఆషియాకు మరియు మిగిలిన దేశములకు హద్దుగా ఉన్న యూఫ్రటీసు నది యెండిపోవడముతో రాజులూ ఆక్కడికి చేరుకోవడం సులభమౌతుంది.

ఆసక్తిగల పదజాలం, లోతైన అర్ధానిచ్చే పదాలను 16 వ అధ్యాయము, 13-16 వరకు చూస్తాము అవి సాతాను, అంత్యక్రీస్తు మరియు అబద్ద ప్రవక్తను గురించి, ఇది అపవాడి త్రిత్వము అని గుర్తుంచుకొండి, వాళ్ళు సూచనలును, అద్భుత కార్యములును, ఆశ్చర్య క్రియను చేసి లోకనాయకులను, భూమిపైని జనుల నందరినీ క్రీస్తు రెండవ రాకడలో ఆయనతో యుద్దము చేయుటకు యెరూషలేములో సమకూర్చునని చెబుతున్నాయి. దీనిని అర్మగిద్దోను యుద్ధము అంటారు, అది యెరూషలేములో జరుగుతుంది. ఈ పేరును మనం అర్మగిద్దోను దండయాత్రగా మార్చాలి, ఈ దండయాత్ర యెజ్రెయేలు లోయలో జరుగు యుద్ధముతో సమాప్తమౌతుంది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : మంచిది, ప్రజలు అడిగేది ఎందుకిన్ని తీర్పులు? వాటివలన ప్రయోజన మేమిటి?

**డా. జిమ్మీ డేయోంగ్:** ఇవి భూమిని లోపరచుకొనుటకు, మరియు భూనివాసులను లోపరచుకొనుటకు. దానియేలు ఏడవ అధ్యాములో దేవుడు తన కుమారునికి, మనుష్యకుమారునికి రాజ్యమును, యూదులకు తాను వాగ్ధానము చేసిన రాజ్యమును ఇచ్చునని ఉన్నది. ఆయన రెండవ రాకడలో ఈ వెయ్యేండ్ల రాజ్యమును

ఆయన స్థాపించును. దానికి భూమి మరియు భూనివాసులును ఆయనకు లోబడవలసి యున్నది. ఇది అన్యుల అధికారమునకు అంతము చేయడమే. నెబుకద్నెజరుకు దానియేలు చెప్పిన కల భావమిదే గుర్తున్నదికదా. ఈ అన్యుల అధికారము అంతముచేయబడుతుంది. ఇది సాతాను, అంత్యక్రీస్తు, అబద్ధ ప్రవక్త ఈ సాతాను త్రిత్వముకు శిక్షను కరారుచేయడము మరియు అంతమొందించడము. వాళ్ళు అగ్నిగుండములో పడవేయబడుదురు అక్కడ నిరంతరము భరించరాని భాదలు ఉండును. ఈ మహాశ్రమలు, తీర్పులు భూమిపై వచ్చుటకు మూడవ కారణము యూదా జనాంగమును రక్షకుడును, మెస్సియ ఐన యేసుక్రీస్తు నొద్దకు నడిపించుటకు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : సరే శుభవార్త ఏమిటి? మహాశ్రమల కాలానికి మనమెంత సమీపముగా ఉన్నాము? దానికి ముందే సంఘారోహణము. ఎందుకనగా ప్రజలు మన మెంత సమీపముగా ఉన్నాము, దానికి సిద్ధపడటానికి ఏమి చెయ్యాలి? అనడుగుతున్నారు.

**డా. జిమ్మీ డేయోంగ్:** ఒక సంగతి చెబుతున్నాను, సంఘారోహణము జరిగిన వెనువెంటనే అంత్యక్రీస్తు ప్రత్యక్షమగునని మనము మాట్లాడుకున్నాము. అంత్యక్రీస్తు రాకకు సర్వము సిద్ధము చేయబడినది.రోమా సామ్రాజ్యము పునరుద్ధరించబడినది, అతడు బయలుపడి ఇశ్రాయేలు దేశములోని యూదులకును మరియు ఇతర దేశాములకును మధ్య శాంతి ఒప్పందాన్ని స్థిరపరుస్తాడు. కానీ అదే సమయానికి యెహెజ్కేలు 38:8,11లో చెప్పబడినట్లు వాళ్ళు ఆయుధాలను విడిచిపెట్టినప్పుడు వాళ్ళు తమ దేశము శాంతిగా ఉన్నదని వాళ్ళు మెస్సయగా భావిస్తున్న అంత్యక్రీస్తు తీసుకు వచ్చిన శాంతోతో ఉన్నామనుకునే సమయానికి అన్ని దేశములు ఏకమౌతాయి.

అమలుకానైయున్న ఈ మొదటి రెండు తీర్పుల గురించి మరియు మిగిలిన తీర్పుల గురించి మేము చెబుతున్నవిషయాలను ఒక్క క్షణం ఆలోచించండి. తెరలేవనైయున్నది, సంఘారోహణమునకు కాదు, క్రీస్తు రెండవ రాకడకు. ఈ తీర్పులన్ని సంఘారోహణము తర్వాతే జరుగును. సంఘారోహణము జరగక ముందు వీటిలో ఏ తీర్పునూ నేరవేర్పులోనికి రావు.

ఈ ప్రవచనాల నేరవేర్పుకు మనం అంత దగ్గరగా ఉన్నట్లయితే సంఘారోహణమునాకు ఇంకెంత దగ్గరగా ఉన్నామని నేననుకుంటున్నాను? ఈ కార్యక్రమాన్ని చూస్తున్న ప్రతీ ఒక్కరూ యేసుక్రీస్తును ప్రభువుగా రక్షకునిగా అంగీకరించాలి. స్నేహితులారా! ఈ భూమిపైకి రానియున్న తీర్పులను గురించి మేము చెబుతూఉన్నాము. మీరు ఆతీర్పులు అనుభవించ అవసరములేదు. మీరు యేసుక్రీస్తును ప్రభువుగా రక్షకునిగా అంగీకరించవచ్చు. మీరు పాపులని ఒప్పుకొని, యేసుక్రీస్తు మరణించి, సమాది చేయబడి పునరుత్థానుడై తిరిగి లేచనని, ఆయన మీ పాపములను క్షమించెనని విశ్వసించండి. ఆయన నీ జీవితములోనికి వచ్చి నీ హృదయములో ఉండి నిన్ను రక్షించమని కోరిన యెడల ఆయన మిమ్ముని రక్షించెను. ఆయన మిమ్మును, ప్రకటన మూడవ అధ్యాయము పదవ వచనములో ఉన్నట్లు మహాశ్రమల కాలములో వచ్చు అన్ని తీర్పుల నుండి మిమ్మును రక్షించును.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : మంచిది వచ్చే వారం అందరికీ తెలిసిన కొన్ని ముఖ్య విషయాలను మనం చర్చించుకోనున్నాము. అర్మగిద్దోను యుద్ధము గురించి, వెయ్యేండ్ల పరిపాలన గురించి, మహా ధవళ సింహాసనము గురించి, మాట్లాడుకోబోతున్నాము. ప్రియులారా మీరు తప్పక వాటిని తెలుసుకోవాలనుకుంటున్నారు, కనుక తప్పక వచ్చే వారం చూడండి.

*****

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని  చూసేందుకు ఉచిత  John Ankerberg Show App చెసుకోండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**


**ద జాన్ ఆంకర్ బర్గ్ షో**

**పోస్ట్ బాక్స్ 8977**

**చట్టనూగా, TN 37414 అమెరికా.**

**మా వెబ్ సైట్: JAshow.org**